
సంక్షేమమే పరమావధి

- జగనన్న నాలుగున్నరేళ్ల పాలనలో నందిగామకు రూ.1238 కోట్ల లబ్ధి
- లబ్ధిదారులు 4,34,187మంది
- సంతృప్తి వ్యక్తం చేస్తున్న ప్రజలు



సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందించిన నందిగామ ఎమ్మెల్యే మొండితోక జగన్‌మోహనరావుకు కృతజ్ఞతలు చెబుతున్న బాధితులు (ఫైల్)

నందిగామ టౌన్: గతంలో మాదిరిగా ప్రభుత్వ పథకాల కోసం నాయకుల ఇళ్లు.. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు లేకుండా...సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత...అర్హత ఉంటే సిఫార్సు లేఖలు అవసరం లేదు..అర్హతే ప్రామాణికత..సచివాలయ సిబ్బందే ఇంటికి వచ్చి దరఖాస్తుల పూరింపు..పథకం మంజూరు కాగానే లబ్ధిదారుల ఇంటిముంగిటే అందజేత.. ఇది ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోనే వైఎస్సార్ సీపీ ప్రభుత్వం నాలుగున్నరేళ్లుగా అవలంబిస్తున్న పరిపాలనా తీరు. ప్రజా సంకల్ప పాదయాత్ర..ఎన్నికల హామీలు.. వెరసి అధికారంలోకి వచ్చిన నాలుగున్నరేళ్లలో ఇచ్చిన హామీలలో 99 శాతం మేర హామీలను అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల హృదయాలలో నిలిచిపోగా, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించే పాలకులను చూసిన ప్రజలు, ఇచ్చిన హామీలను నెరవేర్చే పాలకుడిని కూడా చూస్తున్నామని నందిగామ నియోజకవర్గ ప్రజలు సంతోషం వ్యక్తంచేస్తున్నారు. ముఖ్యంగా నవరత్నాల పథకాల ద్వారా నందిగామ నియోజకవర్గంలోనే లక్షల సంఖ్యలో లబ్ధిదారులకు వందల కోట్లలో లబ్ధి చేకూర్చిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనపై అన్ని వర్గాల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా ఎన్నికలు ఏవైనా మేమంతా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పక్షమే అనేట్లుగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని పేర్కొంటున్నారు. ఇలా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నాలుగున్నరేళ్ల పాలనలో నందిగామ నియోజకవర్గానికి జరిగిన మేలు అంతా ఇంతా కాదు.



నందిగామకు రూ.1238కోట్ల లబ్ధి..

నందిగామ నియోజకవర్గంలోని నందిగామ పట్టణంతోపాటు నందిగామ, కంచికచర్ల, చందర్లపాడు, వీరులపాడు మండలాల పరిధిలోని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించిన ఏకైక ప్రభుత్వం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం. నవరత్నాలతోపాటు మొత్తం 36 పథకాల కింద నియోజకవర్గంలోని 4,32,131 మంది లబ్ధిదారులకు ప్రత్యక్ష నగదు బదిలీ పథకం ద్వారా రూ. 1231.83కోట్లను అందజేశారు. నాన్ డీబీటీ ద్వారా 2,056 మందికి రూ. 5.49కోట్లను అందించారు. ఇలా మొత్తం 4,34,187 మంది లబ్ధిదారులకు రూ.1238 కోట్లను అందించిన ప్రభుత్వం గతంలో మరొకటి లేదని అందించిన సంక్షేమ పథకాల వివరాలు చెబుతున్నాయి. నియోజకవర్గ పరిధిలో శాసన సభ్యుడు డాక్టర్ మొండితోక జగన్ మోహనరావు సైతం పథకాల లబ్ధిదారుల ఎంపికలో అర్హతనే ప్రమాణికంగా తీసుకోవాలని ఎప్పటికప్పుడు అధికారులకు ఆదేశాలు జారీచేస్తూ పేదలకు న్యాయం చేస్తున్నారని లబ్ధిదారులు హర్షం వ్యక్తంచేస్తున్నారు.

ఆసరా అందుతుంది..



సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అందిస్తున్న వైఎస్సార్ ఆసరా పథకం అందుతుంది. ఈ పథకం ద్వారా ఏటా రూ. 18,500 అందిస్తున్నారు. పథకాల కోసం ఆఫీసుల చుట్టూ తిరిగే పని లేకుండా వలంటీరే ఇంటికి వచ్చి దరఖాస్తు చేశారు. పథకం లబ్ధి కూడా నేరుగా బ్యాంకు ఖాతాలో జమవుతుండటం ఎంతో సంతోషంగా ఉంది.

– గంజినబోయిన వెంకటరమణ

ఆసరాగా లా నేస్తం..



నేను ఎంబీఏ చదివి మూడేళ్ల లా కోర్సు పూర్తి చేశాను. జూనియర్ న్యాయవాదిని కావడంతో సరిపడ ఆదాయం లేక పలు ఇబ్బందులు పడాల్సి వచ్చేది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లా నేస్తం పథకం ద్వారా అందిస్తున్న నెలకు రూ.ఐదు వేలు ఎంతో ఆసరాగా ఉంటోంది.

– మద్దుకూరి శిరీష, న్యాయవాది

నాన్ డీబీటీ పద్ధతిలో పథకాల వివరాలు..

పథకం	లబ్ధిదారుల సంఖ్య	పొందిన లబ్ధి (రూపాయల్లో)
జగనన్న గోరుముద్ద	221	21,89,447
సొంత స్థలాల్లో గృహనిర్మాణం	125	1,95,00,000
జగనన్న తోడు (రుణాలు)	82	15,26,758
బియ్యం కార్డులు	1279	2,79,38,476
ట్యాబ్‌లు	45	5,94,990
జగనన్న విద్యా కానుక కిట్‌లు	217	15,41,134
వైఎస్సార్ సంపూర్ణ పోషణ	87	16,29,510
మొత్తం	2056	5,49,20,315

డీబీటీ పద్ధతిలో పథకాల వివరాలు..

పథకం	లబ్ధిదారులు	అందించిన నగదు
వైఎస్సార్ ఆసరా	46,630	115,31,56,333
అమ్మ ఒడి	29,921	119,95,92,098
పాఠశాలల శానిటేషన్‌కి	24,550	63,13,7000
అర్చకులకు	86	4,30,000
జగనన్న చేదోడు	2,475	5,22,60,000
కరోనా సహాయం	67,123	6,71,23,000
పంటల ఇన్సూరెన్స్	23,641	107,92,29,001
ఈబీసీ నేస్తం	4,301	11,67,00,000
హౌసింగ్	5,691	52,40,79,176
ఇమాంలు	01	5000
ఇన్‌పుట్ సబ్సిడీ	6,248	5,86,01,598
జగనన్న తోడు	2,482	12,48,350
జగనన్న వసతి దీవెన	12,701	14,24,25,595
జగనన్న విద్యా దీవెన	14,299	41,09,35,356
కళ్యాణమస్తు	9,012	26,22,44,199
కాపు నేస్తం	2,366	6,95,43,000
లా నేస్తం	16	9,60,000
మత్స్యకార భరోసా	02	20,000
నేతన్న నేస్తం	114	91,20,000
పాస్టర్‌లకు	294	14,70,000
పింఛన్	43,040	393,81,67,000
వైఎస్సార్ రైతు భరోసా	37,516	164,95,10,400
సున్నా వడ్డీకి పంట రుణాలు	9,841	2,92,02,160
సున్నా వడ్డీ రుణాలు	53,946	10,87,89,579
వాహనమిత్ర	3,017	9,38,60,000
వైఎస్సార్ ఆరోగ్య ఆసరా	6,727	5,04,59,475
వైఎస్సార్ ఆరోగ్య శ్రీ	10,086	44,68,71,517
వైఎస్సార్ బీమా	832	133,37,5000
వైఎస్సార్ చేయూత	15,173	65,58,75,000
మొత్తం	4,32,131	123183,89,837

క్లుప్తంగా

ట్యాబ్‌ల పంపిణీపై విషపు రాతలు తగవు

ప్రభుత్వ విప్ ఉదయభాను



జగ్గయ్యపేట: పేద విద్యార్థులకు ఇచ్చిన ట్యాబ్‌లపై రామోజీరావు తనపత్రికలో విషపురాతలు రాస్తున్నారని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను శుక్రవారం ఒక ప్రకటనలో మండిపడ్డారు. ఇటువంటి రాతలు తగవన్నారు. చంద్రబాబును అందలం ఎక్కించాలనే ఉద్దేశంతో రామోజీరావు జర్నలిజం ముసుగులో సీఎం జగన్‌మోహన్‌రెడ్డిపై , ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపైనా తప్పుడురాతలు రాస్తున్నారన్నారు. పేద విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తే తప్పేంటని ప్రశ్నించారు. బైజూస్ కంటెంట్ బాగుంటుందని ఉద్దేశంతోనే ఆ సంస్థ నుంచి ట్యాబ్‌లు తీసుకున్నారన్నారు. గత డిసెంబర్‌లో 5.18లక్షల ట్యాబ్‌లను విద్యార్థులకు అందించగా, ఈ ఏడాది కూడా మరో 4.35లక్షల ట్యాబ్‌లను పంపిణి చేస్తున్నారన్నారు. టీడీపీ హయాంలో ఏనాడైనా విద్యార్థులను, పాఠశాలలను పట్టించుకున్నారా అని ప్రశ్నించారు. ఎన్ని విషపు రాతలు రాసిన ప్రభుత్వం పేదల చదువుకు సహకరిస్తూనే ఉంటుందని ఉదయభాను వివరించారు.

18 నుంచి ఈవీఎంల ప్రదర్శన

కంచికచర్ల : ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపులను బీఎల్‌వోలు జాగ్రత్తగా పరిశీలించాలని నందిగామ ఆర్డీవో పి.సాయిబాబు సూచించారు. కంచికచర్ల తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఆయన ఓటర్ల జాబితాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఈనెల 18 సోమవారం నుంచి నందిగామ డివిజన్ పరిధిలో అన్ని గ్రామాల్లో ఈవీఎం మిషన్లను ప్రదర్శిస్తామని చెప్పారు. ఎస్ఈఈప్ ప్రోగ్రాం ద్వారా ఓటర్లు ఓవిధంగా ఓటు హక్కును వినియోగించుకోవాలనే విషయంపై బీఎల్‌వోలు అవగాహన కల్పిస్తారని వివరించారు. తహశీల్దార్ పి.శంకర బాబు, బీఎల్‌వోలు, వీఆర్వోలు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

వీరులపాడు(కంచికచర్ల) : ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై కఠినచర్యలు తీసుకుంటామని వీరులపాడు ఎస్ఐ మహాలక్ష్మణుడు హెచ్చరించారు. మండలంలోని పెద్దాపురం వద్ద శుక్రవారం ఆయన వాహనాల తనిఖీ చేపట్టారు. ఎటువంటి ధ్రువీకరణపత్రాలు లేకుండా వాహనాలు నడుపుతున్న పదిమందిని గుర్తించి, వారికి రూ.5వేలు జరిమానా విధించారు.

దేవాలయ భూముల పరిశీలన



జగ్గయ్యపేట: మండలంలోని తక్కెళ్ళపాడు, అనుమంచిపల్లి, రామచంద్రునిపేట, గరికపాడు గ్రామాల్లోని దేవాలయ భూములను కాకినాడ దేవాదాయశాఖ ల్యాండ్ ప్రొటెక్షన్ సెల్ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ భారతి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు భూములు పరిశీలించారన్నారు. తక్కెళ్ళపాడులో గెంటేల నారాయణ అండ్ ట్రస్ట్‌కు చెందిన దేవాలయ భూములపై ఫిర్యాదులు అందినట్లు చెప్పారు. ఆక్రమణ గురైన దేవాదాయశాఖ భూములను కూడా పరిశీలించారు. కార్యక్రమంలో ల్యాండ్ ప్రొటెక్షన్ తహశీల్దార్ రమేష్, సర్వేయర్ రూప, దేవాలయ ఇన్‌స్పెక్టర్ ఫణికుమార్, ఈవో జయప్రకాష్, ఆయా ఆలయాల సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల ఇళ్ల ముంగిటకే పాలన



చందర్లపాడు(నందిగామ టౌన్): గత పాలకుల మాదిరి కాకుండా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయాల ద్వారా ప్రజల ముంగిటకే పాలన తెచ్చారని నందిగామ ఎమ్మెల్యే మొండితోక జగన్‌మోహనరావు పేర్కొన్నారు. చందర్లపాడు మండలంలోని కాండ్రపాడులో శుక్రవారం రాత్రి 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ గుగులోతు లక్ష్మి, ఉప సర్పంచ్ కొండా కృష్ణారెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు ముక్కపాటి నరసింహారావు, పీఏసీఎస్ చైర్మన్ కమతం వెంకట నర్సిరెడ్డి, శాఖమూరు వెంకట కుమారి, వైఎస్ఎన్ ప్రసాద్, నాయకులు పాల్గొన్నారు.

నేటి నుంచి పత్తి కొనుగోళ్లు నిలిపివేత

కంచికచర్ల : స్థానిక మార్కెట్ యార్డులోని పత్తి కొనుగోలు కేంద్రంలో శనివారం నుంచి కొనుగోళ్లు నిలిపివేసినట్లు ఏఎంసీ కార్యదర్శి శ్రీనివాసరావు తెలిపారు. జిన్నింగ్ మిల్లుల్లో పత్తి నిల్వలు ఎక్కువగా ఉండటం, తుపాను నేపథ్యంలో ఈనెల 25వతేదీ వరకు కొనుగోళ్లు నిలిపివేస్తున్నట్లు చెప్పారు. తిరిగి కొనుగోళ్లు ప్రారంభించే తేదీని త్వరలోనే ప్రకటిస్తామని సీసీఐ బయ్యర్ నరసింహానాయక్ తెలిపారు. రైతులు సహకరించాలని కోరారు.

టిడ్కో గృహాల పనులు వేగవంతం చేయాలి

జగ్గయ్యపేట అర్బన్: పట్టణంలోని టిడ్కో గృహాల వద్ద చేపట్టిన విద్యుద్దీకరణ, ఫ్లోరింగ్, పైపులైన్ నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తిచేయాలని మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర ఆదేశించారు. స్థానిక బలుసుపాడు రోడ్‌లోని టిడ్కో గృహాల వద్ద జరుగుతున్న డ్రెయిన్లు, విద్యుద్దీకరణ తదితర పనులను శుక్రవారం పరిశీలించారు. ఆయా పనులపై కాంట్రాక్టర్, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర మాట్లాడుతూ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను జగ్గయ్యపేటలోని లబ్ధిదారులకు త్వరితగతిన టిడ్కో ఇళ్లను పంపిణీ చేసేందుకు కృషిచేస్తున్నారన్నారు. అందుకోసం ఆయా పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు వివరించారు. త్వరితగతిన గృహాలను పంపిణీ చేసేందుకు ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ఆయన వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, మార్కెట్ యార్డు చైర్మన్ మానేపల్లి బ్రహ్మం, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు సాయిచైతన్యశర్మ, వైఎస్సార్ సీపీ నాయకులు కాశికిషోర్, దువ్వల రామకృష్ణ, కొరకూటి సైదులు ఉన్నారు.

సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు

నందిగామ టౌన్: ప్రజాసమస్యలు తెలుసుకుని వాటిని సత్వరమే పరిష్కరించేందుకే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు పేర్కొన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో 17,18 వార్డుల పరిధిలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం దృష్టికి వచ్చిన సమస్యలపై ప్రజాప్రతినిధులు, అధికారులతో శుక్రవారం ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జగన్‌మోహనరావు మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని వివరించారు. ఒక్కో సచివాలయానికి రూ.20లక్షలను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మంజూరు చేస్తున్నారన్నారు. పట్టణంలోని అన్ని వార్డులలోని సమస్యలను తెలుసుకుని యుద్ధప్రాతిపదికన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. వార్డు కౌన్సిలర్లు బాపట్ల సాంబయ్య, బండారు గంగమ్మ, మున్సిపల్ వైస్‌చైర్మన్ పాకాలపాటి కిరణ్, నాయకులు పట్టా శ్రీను, బండారు శేషు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతికి జగనన్న కృషి

ఎమ్మెల్యే జగన్‌మోహనరావు



ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

నందిగామ టౌన్: పేదల కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలను అమలుచేస్తూ వారి అభ్యున్నతికి కృషిచేస్తున్నారని నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు పేర్కొన్నారు. పట్టణంలోని 15వ వార్డులో శుక్రవారం ఆయన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్డులోని గడపగడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించి, పథకాల అమలు తేదీలతో కూడిన సంక్షేమ క్యాలెండర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జగన్‌మోహనరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనా తీరుతో అన్నివర్గాల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. ముఖ్యంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కృషితో ఆర్థికాభివృద్ధిలో మనరాష్ట్రంలో దేశంలోనే 22వ స్థానం నుంచి ఏకంగా మొదటి స్థానానికి చేరిందని గుర్తుచేశారు. తలసరి ఆదాయంలో కూడా 18వ స్థానం నుంచి 11కి ఎగబాకిందని వివరించారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని చెప్పారు. గత ప్రభుత్వంలో మాదిరిగా కాకుండా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికే దక్కిందన్నారు. గతంలోని అన్ని పార్టీలు బీసీలను కేవలం ఓటు బ్యాంకుగానే చూడగా, బీసీలంటే బ్యాక్‌వర్డ్ క్యాస్ట్ కాదు బ్యాక్‌బోన్ క్యాస్ట్ అని చెప్పటమే కాకుండా అందుకనుగుణంగా పాలన సాగిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని కొనియాడారు. ప్రజలకు మంచి చేసేందుకు అహర్నిశలు తపించే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి అన్నిరకాలుగా అండగా ఉండి రానున్న ఎన్నికల్లో పూర్తి మద్దతు పలకాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్‌లు ఓర్సు లక్ష్మి, పాకాలపాటి కిరణ్, వార్డు కన్వీనర్ ఓర్సు జ్వాలా, ఏఎంసీ చైర్మన్ మహ్మద్‌మస్తాన్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నెలకుదిటి శివనాగేశ్వరరావు, అచ్చి శ్రీకర్, ఓర్సు కొండ, నాయకులు, వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

టెన్త్ విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ



స్టడీ మెటీరియల్ దాత అప్పారావును సత్కరిస్తున్న యూటీఎఫ్ నాయకులు

గండేపల్లి(కంచికచర్ల) : విద్యార్థులు జీవితంలో ఉన్నతంగా స్థిరపడాలంటే కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని ఐక్య ఉపాధ్యాయ సంఘ జిల్లా కార్యదర్శి రెడ్‌స్టార్ సూచించారు. మండలంలోని గండేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదోతగరతి చదువుతున్న 75మంది విద్యార్థులకు తెలుగు, ఇంగ్లిష్ మీడియంకు సంబంధించిన న్యూ మోడల్ టెస్ట్ పేపర్స్ స్టడీ మెటీరియల్‌ను ఇండియన్ ఓవర్‌సిస్ బ్యాంకు రిటైర్డ్ మేనేజర్ ఎస్ఎస్ అప్పారావు సౌజన్యంతో శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రెడ్‌స్టార్ మాట్లాడుతూ పదోతరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభను కనబరచాలని కోరారు. ఇప్పటి నుంచి ఓ ప్రణాళికప్రకారం చదివితే చక్కటి ఫలితాలను సాధించవచ్చన్నారు. స్టడీ మెటీరియల్‌ను అందజేసిన అప్పారావుని యూటీఎఫ్ నాయకులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ మండల అధ్యక్షుడు మేరుగ రామారావు, మండల కార్యదర్శులు పి.కుమారస్వామి, నాగార్జున, ఇబ్రహీంపట్నం యూటీఎఫ్ నాయకులు బి.అమరనాయక్, పాఠశాల హెచ్‌ఎం రామకృష్ణ, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములుకు ఘన నివాళి



పొట్టి శ్రీరాములుకు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు, నాయకులు



పొట్టి శ్రీరాములుకు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ అరుణకుమార్

నందిగామ టౌన్: బాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు పొట్టి శ్రీరాములు చేసిన ప్రాణత్యాగం అజరామరంగా నిలుస్తుందని నందిగామ డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు పేర్కొన్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతిని శుక్రవారం నిర్వహించారు. ముందుగా అమరజీవి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జగన్‌మోహనరావు మాట్లాడుతూ మహాత్మాగాంధీ బోధించిన సత్యం, అహింస, హరిజనోద్ధరణ ఆశయాల కోసం పొట్టి శ్రీరాములు అనితర కృషి చేశారన్నారు. సొంత కులం వ్యతిరేకించినా ఎస్సీలకు ఆలయ ప్రవేశం కల్పించేందుకు రాజీలేని పోరాటం చేశారని కొనియాడారు.

పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిది.. ఎమ్మెల్సీ అరుణకుమార్

స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణకుమార్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అరుణకుమార్ మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్ర ఏర్పాటుకు పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం మరువలేనిదని పేర్కొన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సాహసోపేత నిర్ణయాలతో ముందుకు సాగుతూ రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఏఎంసీ చైర్మన్ మహ్మద్ మస్తాన్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి చల్లా బ్రహ్మేశ్వరరావు, పట్టణ కన్వీనర్ దొంతిరెడ్డి దేవేందర్‌రెడ్డి, నాయకులు నల్లమల్లి మురళి, సముద్రాల మధు, సూరె రామారావు, చిరుమామిళ్ల చైతన్యకుమార్, నెలకుదిటి శివనాగేశ్వరరావు, అనుమోలు సారథి, ముప్పల శ్రీను, బండారు వెంకట్రావ్, విశ్వనాథపల్లి కృపారావు పాల్గొన్నారు.



కంచికచర్లలో నివాళులర్పిస్తున్న గ్రంథాలయాధికారి రామచంద్రుడు, స్థానికులు



పేటలో పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న రాఘవేంద్ర, ప్రభాకర్, నాయకులు

జగ్గయ్యపేటలో...

జగ్గయ్యపేట: ఆంధ్రరాష్ట్ర సాధనకు ప్రాణాలర్పించిన చిరస్మరణీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని మున్సిపల్‌చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర కొనియాడారు. పొట్టి శ్రీరాములు వర్ధంతిని శుక్రవారం నిర్వహించారు. పట్టణంలోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రాఘవేంద్ర మాట్లాడుతూ భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం చేశారన్నారు. మహాత్మాగాంధీ బోధించిన సత్యం, అహింస వంటి ఆశయాల కోసం పనిచేశారన్నారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకర్, పట్టణ సచివాలయ కన్వీనర్ తుమ్మేపల్లి నరేంద్ర, వైఎస్సార్‌సీపీ నాయకులు బద్దునాయక్, చారుగుండ్ల కొండ, రామకృష్ణ, కిషోర్, ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.

కంచికచర్లలో..

కంచికచర్ల : స్థానిక శాఖా గ్రంథాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతిని నిర్వహించారు. పొట్టి శ్రీరాములు చిత్రపటానికి గ్రంథాలయాధికారి అల్లూరు రామచంద్రుడు పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం రామచంద్రుడు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి ప్రాణాలు అర్పించిన గొప్పవ్యక్తి పొట్టి శ్రీరాములు అని కొనియాడారు.

దోమల నివారణకు ప్రత్యేక చర్యలు



జగ్గయ్యపేట అర్బన్: పట్టణంలో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర తెలిపారు. పట్టణంలోని కాకానినగర్, గాంధీబొమ్మ సెంటర్, వైవై కాలనీ, ఈశ్వరరావు హోటల్ ప్రాంతం, అద్దాలబజారు, నాగమయ్యబజారు తదితర ప్రాంతాల్లో శుక్రవారం మలాథిన్ టెక్నికల్ లిక్విడ్‌ను వెదజల్లారు. ఈ పనులను శానిటరీ ఇన్‌స్పెక్టర్ దుర్గాప్రసాద్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా చైర్మన్ రాఘవేంద్ర మాట్లాడుతూ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను ఆదేశాల మేరకు పట్టణంలోని పలువార్డుల్లో దోమల నివారణ మందులను పిచికారీ చేయిస్తున్నట్లు వివరించారు.

విజేతలకు బహుమతులు అందజేత



నందిగామ టౌన్: గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహనరావు తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన బాలికల అంతర పాలిటెక్నిక్ జోనల్ స్థాయి ఆటల పోటీలు శుక్రవారం ముగిశాయి. బహుమతుల ప్రదానోత్సవానికి ఎమ్మెల్యే జగన్‌మోహనరావు ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేసి అభినందించారు. ఎమ్మెల్యే జగన్‌మోహనరావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోను ఆసక్తి పెంపొందించుకోవాలన్నారు. క్రీడల్లో పాల్గొంటే మానసికోల్లాసం కలుగుతుందని, భవిష్యత్తులో ఉద్యోగావకాశాల్లో ప్రాధాన్యత లభిస్తుందని వివరించారు. కళాశాలలు, ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించే క్రీడా పోటీలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకుని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచాలని సూచించారు. కార్యక్రమంలో క్రీడాకారులు, పీడీ వాసిరెడ్డి నాగేశ్వరరావు, నాయకులు పాల్గొన్నారు.